క్లుప్తంగా

కూర్మనాథున్ని దర్శించుకున్న దేవదాయ శాఖ కమిషనర్



రామసత్యన్నారాయణకు కూర్మనాథుని చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

గార: విష్ణుక్షేత్రం శ్రీకూర్మం కూర్మనాథున్ని రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ కమిషనర్ ఎస్. రామసత్యన్నారాయణ బుధవారం దర్శించుకున్నారు. ముందుగా మూలవిరాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆర్‌జేసీ ఎం.వి.సురేష్‌బాబు, ఉపకమిషనర్ ఎస్. సుజాత, ఎస్ఈ శేఖర్‌లు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఈ కృష్ణ, జిల్లా ఈవో సూర్యప్రకాశరావు, ఈవో జి.గురునాథం, పాలకమండలి సభ్యులు డబ్బీరు వాసుదేవరావు, అనుపోజు నాగరాజు, బోర కృష్ణవేణి, పూడి కమల ఉన్నారు.

ఈ-క్రాప్ నమోదు చేయాలి



మాట్లాడుతున్న జేడీ శ్రీధర్

జి.సిగడాం: రబీ సీజన్‌లో రైతులు పండించే ప్రతీ పంటకు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయాలని వ్యవసాయశాఖ జేడీ కె.శ్రీధర్ సూచించారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ-పంట నమోదు చేయడంతో ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతింటే పరిహారం అందుతుందన్నారు. ఏడీఏ వడ్డాది శ్రీనివాసరావు, ఏఓ యర్రా శారద తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యకు ప్రోత్సాహం



మాట్లాడుతున్న పీడీ విద్యాసాగర్

ఎచ్చెర్ల: బాలికలు విద్యలో ముందుండాలని డీఆర్‌డీఏ పీడీ డి.విద్యాసాగర్ తెలిపారు. అల్లినగరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి చదువుతున్న బాలికలకు జాతీయ జండర్ అధారిత కార్యక్రమంలో భాగంగా బాలకల విద్యను పోత్సహించడం అనే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. వెలుగు ఏపీ రవి, ఏపీఎం రామమూర్తి, స్థానిక నాయకుడు మురళీధర్‌బాబాపాల్గొన్నారు.

వాడాడలో గణిత ద్వాదశావధానం



తిరుపతిరావును సన్మానిస్తున్న దృశ్యం

గార: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి వారోత్సవాలు సందర్భంగా వాడాడ పాఠశాలలో గణిత ద్వాదశావధానం బుధవారం జరిగింది. గణిత అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టారు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో గణితంపై ఉన్న భయాన్ని పోగట్టడంతోపాటు ఆసక్తి కలిగించేందుకు ఈ అవధానం ఎంతో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాలరావు అన్నారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాస్టారును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, చలపతిరావు, గణపతి, శైలజ, పావని, చౌదరి పాల్గొన్నారు.

పరామర్శ..



మేకా శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: మండలంలోని పలు కుటుంబాలను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ బుధవారం పరామర్శించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మేకా శ్రీనివాస్ తల్లి రాజేశ్వరమ్మ, రావాడ పంచాయతీ ఉప్పివలసలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బోర సత్యం తల్లి, జే.ఆర్.పురం పంచాయతీలోని వార్డు మెంబర్ కుప్ప గౌరీభవానీ తండ్రి చుక్క సూర్యనారాయణ, పాతర్లపల్లిలో యండ రామప్పడు, మంత్రి సీదిరి అప్పలరాజు పీఏ శంబాన గోవిందరావు సోదరుడు అప్పలనాయుడు ఇటీవల మృతి చెందారు. ఆయా కుటుంబాలకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, నాయకులు పచ్చిగుళ్ల సాయిరాం, పిన్నింటి సత్యంనాయుడు, టేకి బ్రహ్మాజీ, చందక రమణ, కలిశెట్టి కన్నంనాయుడు, కుప్ప రమణ తదితరులున్నారు.

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: తమ్మినాయుడుపేటలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: వెల్పురాయిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సాయికుమార్



గార: ఎస్.మత్స్యలేశంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

ఎచ్చెర్ల క్యాంపస్: అభివృద్ధి, సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. తమ్మినాయుడుపేట గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండా ఎగుర వేశారు. అభివృద్ధి పనుల వివరాలతో ఏర్పాటు చేసిన బోర్డు ఆవిష్కరించారు. అనంతరం పల్లెనిద్ర, సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ప్రజలకు వద్దకు సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చామన్నారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకరరావు, నాయకులు మురళీధర్‌బాబా, పంచాది నర్సింహమూర్తి, వావిలపల్లి రామారావు, సర్పంచ్ భూదమ్మ, సనపల సూరిబాబు, యండ రమేష్ పాల్గొన్నారు.

వెల్పురాయిలో

రణస్థలం: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని వెల్పురాయి గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల జాబితాను ప్రదర్శించారు. ఏఓ ధనుంజయరావు, ఈఓపీఆర్డీ ప్రభాకర్‌రావు, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, మండల నాయకులు మైలపల్లి కామరాజు, వెల్పురాయి ఎంపీటీసీ గురాన ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కెల్ల రామకృష్ణ, దేవరాపల్లి సర్పంచ్ మీసాల శ్రీనివాసరావు, గ్రామ నాయకులు అయ్యప్పలనాయుడు, మీసాల రామకృష్ణ, కెల్ల కృష్ణారావు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యం

గార: మత్స్యకారుల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకూర్మం-2 (ఎస్. మత్స్యలేశం) సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. చేపలవేట నిషేధ సమయంలో భృతిని పెంచడం జరిగిందని, బీమా కూడా తక్షణమే అందేలా చర్యలు తీసుకున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ అందవరపు బాలకృష్ణమూర్తి, ఎంపీడీవో సంజీవి రమణయ్య, మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, వైఎస్ ఎంపీపీ అరవల రామకృష్ణ, ఊట అప్పలనాయుడు, రాజు, పొదిలాపు రామజోగి, సెక్రటరీ చెట్టు శంకరరావు పాల్గొన్నారు.

క్యాన్సర్ రహిత సమాజం అవసరం



అవగాహన కల్పిస్తున్న వైద్యులు మాలతి, సింధూర

శ్రీకాకుళం న్యూకాలనీ: క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి.. అందుబాటులోకి వచ్చిన అధునాతన చికిత్సలతో సునాయాసంగా సాధారణ పరిస్థితికి చేరుకోవచ్చని లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ అన్నారు. నగరంలోని అక్స్‌ఫర్డ్ స్కూల్‌లో చైల్డ్‌హుడ్ క్యాన్సర్‌పై బాలబాలికలకు బుధవారం అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన సింధూర ఆస్పత్రి వైద్యులు డాక్టర్ పైడి మాలతి, సింధూర వ్యాధి గురించి వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఏటా సుమారు 75 వేల మంది పిల్లలు క్యాన్సర్ బారిన పడుతుండగా.. భారత్‌లో 20 శాతం కేసులు నమోదవుతున్నాయన్నారు. పద్నాలుగేళ్లలోపు వారిలో వచ్చే వాటిని చైల్డ్‌హుడ్ క్యాన్సర్లు అంటారని అవగాహన కల్పించారు. పిల్లల్లో సాధారణంగా వచ్చే క్యాన్సర్లు, వాటి లక్షణాలపై అవగాహన ఉంటే.. మొదటి దశలోనే వీటిని నివారించవచ్చనిచెప్పారు. ప్రభుత్వం కూడా ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యాన్ని అందిస్తోందన్నారు. స్కూల్ డైరెక్టర్ అన్నెపు రమేష్, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్, జోన్ చైర్‌పర్సన్ డాక్టర్ బాడాన దేవభూషనరావు, సెక్రటరీ రామ్‌గోపాల్, ట్రెజరర్ శిల్లా మణి పాల్గొన్నారు.

బీజేపీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్‌గా సూర్యప్రసాద్‌నాయుడు



శ్రీకాకుళం న్యూకాలనీ: భారతీయ జనతా పార్టీ లీగల్‌సెల్ జిల్లా కన్వీనర్‌గా రెడ్డి సూర్య ప్రసాద్ నాయుడు నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం జిల్లా పార్టీ నాయకత్వం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈయన శ్రీకాకుళం జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న మైనార్టీ సెల్ సభ్యులు

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్‌సీపీ ఎచ్చెర్ల నియోజకవర్గం క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రతినిధులు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌ను రణస్థలంలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా తమకు మైనార్టీ సెల్‌లో భాగస్వాములు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసి, సన్మానం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయవంతానికి కృషిచేయాలని వారికి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి టొంపల పేతర్, నాయకులు పాల్గొన్నారు.

వినియోగదారుల్లో చైతన్యం అవసరం

● మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శంకరనారాయణ



విజేతగా నిలిచిన విద్యార్థినికి మెడల్ వేసి అభినందిస్తున్న శంకరనారాయణ, కృష్ణారావు

శ్రీకాకుళం న్యూకాలనీ: వస్తుసేవలను వినియోగించే క్రమంలో వినియోగదారుల్లో మరింత చైతన్యం రావాల్సిన అవసరం ఉందని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పైడి శంకరనారాయణ అన్నారు. జాతీయ వినియోగదారుల దినత్సోవాన్ని పురస్కరించుకుని బుధవారం కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరమన్నారు. గ్రామాల్లో ప్రజలకు విద్యార్థులు వినియోగదారుల వస్తు సేవలు కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించాలని సూచించారు. వాణిజ్యశాస్త్రం హెచ్‌వోడీ ఎల్.కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రపంచంలో సామాన్యుడు మొదలుకుని ప్రతి ఒక్కరూ వినియోగదారులేనని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఈ కామర్స్ అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సమావేశంలో కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ చింతాడ కృష్ణారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, వాణిజ్యశాస్త్రం లెక్చరర్లు లలితాబాయి, సంతోషి, పావని పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థినికి గాయాలు

శ్రీకాకుళం క్రైమ్: జిల్లా కేంద్రంలోని కొన్నావీధి పీఎస్ఎస్ఎం స్కూల్ సమీపంలో బుధవారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థిని గాయపడినట్టు ట్రాఫిక్ ఎస్సై ఎస్ఎస్ దొర తెలిపారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం నిమ్మలవలస గ్రామానికి చెందిన చింతాడ రాజేశ్వరి (17) నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతూ బీసీ సంక్షేమ వసతిగృహంలో ఉంటుంది. వసతిగృహంలో భోజనం చేసిన అనంతరం సైకిల్‌పై కళాశాలకు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనదారుడు ఆమెను ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై పడిపోయిన రాజేశ్వరికి కుడివైపున తలకు, దంతాలు విరిగి గాయాలయ్యాయి. వసతిగృహం సిబ్బంది, తోటి విద్యార్థులు అంబులెన్సులో రిమ్స్‌కు రాజేశ్వరిని తరలించారు. విద్యార్థిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

సెయింట్ థామస్ చర్చి ముస్తాబు

● క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు



చర్చిలో వేదిక వద్ద రంగులు వేయిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం పట్టణంలోని టౌన్‌హాలు రోడ్డులోని పునీత తోమాసు దేవాలయం పేరుతో నిర్మితమైనది సెయింట్ థామస్ చర్చి. రెండో పోప్ జాన్‌పాల్ శ్రీకాకుళం వచ్చి ఈ చర్చి కట్టించారు. ఈ 25వ తేదీన నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు చర్చి ముస్తాబైంది. రంగులు వేసి సిద్ధం చేస్తున్నారు. అలాగే విద్యుత్ అలంకరణలు, వేదికను సుందరంగా అలంకరించారు. చర్చి పాదర్ బొనెల రాజు మాట్లాడుతూ.. పది రోజులుగా క్రీస్తు సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాత్రి సమయంలో గృహాలకు వెళ్లి క్రిస్మస్ ప్రాధాన్యతను తెలియచేస్తున్నామన్నారు. ఒక్కో వారం ఒక్కొక్క వర్గాల వ్యక్తుల, సమూహాలపై ప్రార్థనలు నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు. యూత్ క్రిస్మస్, చిల్డ్రన్ క్రిస్మస్, డ్యాన్సులు, పోటీలు నిర్వహించామన్నారు.

పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న వైస్‌చాన్సలర్ నిమ్మ వెంకటరావు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలోని ఏపీజే అబ్దుల్ కలాం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రాజశేఖర్‌రావు, అధ్యాపకురాలు బి.వ్యాస గీత సంయుక్తంగా 'డిజిటల్ డేటా కమ్యూనికేషన్' అనే పుస్తకాన్ని రాశారు. ఈ పుస్తకాన్ని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు వర్సిటీలో బుధవారం ఆవిష్కరించారు. విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు రచనలు, పరిశోధనలు చేయాలని ఫ్యాకల్టీకి సూచించారు. విభాగాధిపతి జి.రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా కాల భైరవ జయంతి



గార: పూజలందుకుంటున్న కాల భైరవుడు

గార: శ్రీకూర్మంలోని కూర్మనాథుని ఆలయ క్షేత్రపాలకుడైన కాల భైరవ స్వామి జయంతోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు కస్పా ఆనందరావు, రామారావు ఆధ్వర్యంలో విగ్రహానికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. స్తోత్ర పారాయణం, వేద పారాయణం, విశేష పూజల అనంతరం భక్తులు స్వామిని దర్శించుకున్నారు. సాయంత్రం గ్రామంలో తిరువీధి నిర్వహించారు.

శ్రీకాకుళం పట్టణంలోని ఆలయాల్లో..

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలు దేవాలయాల్లో కాలభైరావష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. బలగ నాగావళి తీరంలోని బాలత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో కొలువైన కాలభైరవ స్వామికి పీఠం నిర్వాహకులు గణేష్ గురుజీ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు జరిగాయి. అనంతరం అలంకరించారు. అలాగే నక్కవీధిలోని ఉమాజఠలేశ్వరస్వామి దేవాలయంలోని కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అశ్వనీకుమార్, మహేష్‌ల ఆధ్వర్యంలో స్వామికి అభిషేకాలు చేశారు. అనంతరం అలంకరణ చేశారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సహస్ర చండీహోమం ప్రారంభం



చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: బలగ బాలత్రిపుర కాలభైరవపీఠం దేవాలయంలో సహస్ర చండీ హోమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. అమృతానంద సరస్వతీ ఆధ్వర్యంలో విశాఖ కామాఖ్యపీఠం నిర్వాహకులు వేణుశ్యామ్ నిర్వహణలో 108 హోమ కుండాల్లో 1008 మంది భక్తులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ.. ప్రపంచ శాంతి సౌభాగ్యం కోసం ఈ హోమం ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఇందులో పాల్గొనే భక్తులకు సకల సౌభాగ్యాలు కలుగుతాయని అన్నారు. హోమం నిర్వహణతో ఈ ప్రాంతం అంతా పునీతమవుతోందని చెప్పారు. మహిళలు సామూహిక చండీపారా యణ, సహస్ర సప్తసతి పారాయణలు జరిగాయి. కార్యక్రమంలో కాలభైరవ పీఠం నిర్వాహకులు గణేష్ గురుజీ, శిష్యులు పాల్గొన్నారు.

సీఎం పుట్టినరోజు వేడుకలకు తరలిరండి

జి.సిగడాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్నారు. ఈ మేరకు అభిమానులంతా హాజరై విజయవంతం చేయాలని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సీఎం పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు రణస్థలంలో ఏర్పాటు చేశామన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఘనంగా చినయ్యసూరి జయంతి



చినయ్యసూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పరవస్తు చినయ్యసూరి 217వ జయంతి కార్యక్రమాన్ని కార్యదర్శి బుర్రి కుమార్‌రాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చినయ్యసూరి భావితరాలకు చక్కని తెలుగు చందస్సు అందించారన్నారు. ముఖ్య వక్త చినయ్యసూరి సాహిత్యపీఠం అధ్యక్షులు జియో లక్ష్మణ్ మాట్లాడుతూ.. కవితలకు ఆహ్వానం పలికితే చాలా నాణ్యమైన కవితలు ఉభయ రాష్ట్రాల నుంచి వచ్చాయన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీ మాట్లాడుతూ.. నీతి దాయకమైన మిత్రలాభం వంటి రచనలు పునఃర్ముద్రణ బాధ్యత ప్రభుత్వం తీసుకుని భావితరాలకు అందుబాటులోకి తేవాలని కోరారు. హైదరాబాద్‌కు చెందిన డి.వి.ఆర్.మూర్తి శతక్కవి రచన, చాడ శ్రీనివాస్, బి.ఢిల్లీశ్వరరావు, బందారు సుజాత, చక్రీ, మాణిక్యం, పి.అనూష, గంగోత్రి, జి.రోజాలు చిన్నయ్యసూరిపై రాసిన కవితలు నాణ్యమైనవిగా ఉన్నాయని సభలో కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు, ఎస్.వి.రమణమూర్తి ఉన్నారు.

రీసర్వేతో భూ వివాదాలు పరిష్కారం

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



జే.ఆర్.పురంలో రీసర్వే ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ఎన్నో ఎళ్ల నుంచి ఉన్న భూ వివాదాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పరిష్కారం చూపుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని జే.ఆర్.పురం-1 గ్రామ సచివాలయ పరిధిలోని భూ సమగ్ర సర్వేను బుధవారం ప్రారంభించారు. ఇప్పటికే 90 శాతం వరకు సర్వే పూర్తియిందన్నారు. ఈ సర్వే వల్ల రైతుల తమ భూములపై పూర్తి హక్కు పొందుతున్నారన్నారు. పంట నమోదు, రుణాల మంజూరు, బీమా వర్తింపు సకాలంలో అందించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, మండల సర్వేయర్ రవి, రాష్ట్ర సర్వే సంఘ అధ్యక్షుడు బూరాడ మధుబాబు, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, నాయకులు పచ్చిగుళ్ల సాయిరాం, గొర్లె అప్పలనాయుడు, టేకి బ్రహ్మాజీ, సత్యంనాయుడు, వీఆర్వో దేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలేజీలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



శ్రీకాకుళం: ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ప్రిన్సిపాల్ కళావతి, సిబ్బంది

శ్రీకాకుళం: శ్రీకాకుళం రిమ్స్ క్యాంపస్‌లోని ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కాలేజీలో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్. కళావతి పాల్గొని కేక్ కట్ చేశారు. లోకశాంతి కోసం ఏసు ప్రభువు మానవునిగా అవతరించారని, పాపులను రక్షించేందుకు ఆయన ఎన్నో కష్టాలను అనుభవించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధికారి కె.పద్మావతి, సహాయ పీవో పి.సునీత, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఎం.మిచెల్, డి.ఉషాపన్నగవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

తపాలాశాఖ ఉపకారవేతనానికి యశ్వంత్ ఎంపిక



యశ్వంత్

శ్రీకాకుళం క్రైమ్: తపాలా శాఖ ఇచ్చే ఉపకార వేతనానికి పాతహౌసింగ్ బోర్డు కాలనీలోని అక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్న ఎస్.యస్వంత్ ఎంపికైనట్లు తపాలాశాఖ సూపరింటెండెంట్ పిల్లా శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులు పోస్టల్ స్టాంపుల కోసం తెలుసుకోవడం, సేకరించడం, ప్రదర్శన, భద్రపరచడం వంటి అంశాల్లో ఆసక్తి పెంచడం కోసం ధీన దయాళ్‌స్పార్ యోజన పేరుతో పోటీని నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా తొలుత జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్‌ద్వారా కొంత మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరందరికి నిర్దేశించిన అంశాల మీద ప్రాజెక్టులు సమర్పించాలని సూచించగా, అలా వచ్చిన ప్రాజెక్టులలో మెరుగైన వాటిని రాష్ట్ర స్థాయిలో తరగతికి పది మందిని ఎంపిక చేశారన్నారు. ఎంపికైన యశ్వంత్‌కు నెలకు రూ.500 చొప్పున్న రూ.6 వేలు ఉపకార వేతనం కింద జమ చేస్తామని వివరించారు.